# ఆంధ్రభారతి

# ANDHRA BHARATHI

## వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య వైభవం

### అంతర్జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

### 2 & 3 ఏప్రియల్ 2018

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో

A SPECIAL ISSUE ON "THE GLORY AND POMP OF
ONE THOUSAND YEARS OLD TELUGU LITERATURE

NATIONAL SEMINAR RESEARCH PAPERS
HELD ON 2, 3 APRIL 2018.




తెలుగు విభాగం

యస్.వి.కె.పి. & డా॥ కె.యస్. రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల

Recognised by UGC as "College with Potential for Excellence" Accredited by NAAC with Grade "A"

పెనుగొండ - 534 320. ప॥గో॥జిల్లా. ఆంధ్రప్రదేశ్

International Seminar papers on 'The Glory and Pomp of One Thousand Years Old Telugu Literature' named as a "Andhra Bharathi"

First Edition : 2018
Copyright © Chief Editor

Hon'ble Editor : **Dr. N. Suryanarayana Raju**

Chief Editor : **Dr. R. Rama Mohana Rao**

Editor : **Dr. K.V.N.D. Varaprasad**

ISBN No. **978–93–5300–753–9**

Copies : **500**

Price : Rs.**300/-**

D.T.P. :
**Rama Krishna Koppula**
**Cell: 94947 20463 & 94915 74733**

Cover page design:
**S.R. DTP**
**Rajahmundry**
**Cell: 99669 32012**

Publisher:
**Department of Telugu**
**S.V.K.P. & Dr. K.S. Raju Arts & Science College**
**Penugonda – 534 320, W.G.Dist. A.P.**

Printers :
**S.R. DTP**
**Rajahmundry**
**Cell: 99669 32012**

For Copies :
**Department of Telugu**
**S.V.K.P. & Dr. K.S. Raju Arts & Science College**
**Penugonda – 534 320, W.G.Dist. A.P.**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | మహాకావ్య నిర్మాణ రచయిత్రి "మొల్ల" - ఆచార్య గోగినేని యోగప్రభావతీదేవి | 1-4 |
| 2. | ఆంధ్రప్రశస్తి - వేఁగి క్షేత్రము - డా॥ తలారి వాసు | 5-8 |
| 3. | తెలుగులో జాతీయోద్యమ సాహిత్యం - మారాటి నర్సింహులు | 9-14 |
| 4. | సి.నా.రె. తెలుగు సినీ సాహిత్యవైశిష్ట్యం - డా॥ ముచ్చర్ల రాజ్యలక్ష్మి | 15-18 |
| 5. | సహృదయ సాంగత్యం హర్షణీయం - డా॥ దొంతరాజు లక్ష్మీనరసమ్మ | 19-21 |
| 6. | తెలుగు సాహిత్యాభివృద్ధికి విదేశీ తెలుగు సంస్థల కృషి - డా॥ పొందరి లక్ష్మణరావు | 22-25 |
| ✓7. | తెలుగుకథ పరిణామం - డా॥ కె.వి. శాంత కుమారి | 26-29 |
| 8. | శ్రీ అద్దంకి కేశవరావుగారి "తథాగతీయ" సమావలోకనము(సంపూర్ణ గౌతమబుద్ధ చరితము) - డా॥ లంక వేంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మ | 30-35 |
| 9. | వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య చరిత్ర-చాటువులు - యం. వేణుగోపాల్ శర్మ | 36-40 |
| 10. | పాల్కురికి సోమన - దేశికవిత - డా॥ కొత్తిరెడ్డి మల్లారెడ్డి | 41-43 |
| 11. | తెలుగు నవలాసాహిత్యం-మానవతావిలువలు- ఒక పరిశీలన- డా॥ అల్లంశెట్టి నాగజ్యోతి | 44-47 |
| 12. | సినారె బాల్యం - సాహిత్యం - డా॥ మట్టా సంపత్కుమార్‌రెడ్డి | 48-51 |
| 13. | పోతన భాగవతం - సూక్ష్మ పరిశీలన - శ్రీమతి ఎమ్.ఎన్.వి. సూర్యకుమారి | 52-56 |
| 14. | రాష్ట్రేతర ప్రాంతాలలో తెలుగు వెలుగులు - పూషడపు సుబ్బారావు | 57-61 |
| 15. | ముక్తా మణి "సామాజిక స్పృహ" - డా॥ టి. మాల కొండయ్య | 62-65 |
| 16. | పద్మభూషణ్ డా॥ బోయి భీమన్న జీవితం - రచనలు - కటుకం శారద | 66-68 |
| 17. | గురజాడ - రావుతరాయ్‌ల కవిత్వం తులనాత్మక పరిశీలన- డా॥ దార్లపూడి శివరామకృష్ణ | 69-72 |
| 18. | అద్వైత పోతన - తాతా శ్రీనివాస రమా సత్య సందీప శర్మ | 73-77 |
| 19. | శ్రీశ్రీ మహాప్రస్థానం - ఒక పరిశీలన - శిష్టు పి.బి.వి. సత్యరాజేష్ | 78-81 |
| 20. | 'విముక్తి' బుర్రకథలో వినూత్న పోకడలు - బి.హెచ్.వి. రమాదేవి | 82-86 |
| 21. | తెలుగు సాహిత్యం-పశ్చిగోదావరి జిల్లా రచయిత్రుల సేవ (20వ శతాబ్ది ఆధారంగా) - ఉషారాణి బట్రాజు | 87-60 |
| 22. | తెలుగు సాహిత్యంలో సాహిత్య అకాడెమి పాత్ర - సి. శ్రీనివాస్ | 91-95 |
| 23. | ద్రావిడ భాషలలో నాటకావిర్భావం - ఎ.వి.వి.కె. చైతన్య | 96-99 |
| 24. | సంగీత కళకు ప్రాణం పోసిన శంకరాభరణం - పి. శివకుమార్ | 100-102 |
| 25. | కథాసాహిత్యాభివృద్ధిలో ఆచార్య కొలకలూరి ఇనాక్ పాత్ర - రావి శ్రీనివాసులు రెడ్డి | 103-108 |
| 26. | రాయలసీమ వచన కవిత్వం - ప్రాంతీయ అస్తిత్వం - జి.నాగేష్‌బాబు | 109-114 |
| 27. | 21వ శతాబ్ది తెలుగు కథ - ఒక పరిశీలన - రామరాజు మాధవీలత | 115-119 |
| 28. | బంజారాల సీత్లా పండుగ విశిష్టత - డా॥ పాన్‌గోత్ భగ్గు | 120-124 |
| 29. | తెలుగు సాహిత్యం - ప్రక్రియలు - చేబ్రోలు జఖరయ్య | 125-130 |
| 30. | కాళికాంబాసప్తశతి - ఒకపరిశీలన - సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు | 131-136 |
| 31. | అమెరికా ఎమరీ యూనివర్శిటీలో తెలుగు సాహిత్యపీఠం - భానోత్ రమేష్ | 137-139 |

 ISBN : 978-93-6300-753-9

# 7. తెలుగుకథ పరిణామం

డా॥ కె.వి. శాంత కుమారి
తెలుగు లెక్చరర్
గవర్నమెంట్ డిగ్రీ కళాశాల
అవనిగడ్డ, కృష్ణాజిల్లా
చరవాణి : 99125 79570

అనగనగా అంటూ మొదలై కథ కంచికీ అంటూ పూర్తయ్యే తెలుగు కథ వెనుక కథ చాలా పాత ప్రక్రియా పరంగా దాని వయస్సు నేటికి నూట ఎనిమిది. అటువంటి శతాధికాయుషు పూర్తి చేసుకున్న కథకు నిజంగా నూట రెండేళ్ళ వయస్సేనా అంటే కాదనే చెప్పాలి. కారణం ఏమిటంటే కథ అ మనిషితో పాటే పుట్టుంది. మనిషితో పాటే పెరిగింది. మిగిలిన అన్ని సాహిత్య ప్రక్రియలూ కథను చెప్పడా పుట్టాయి. ప్రక్రియ పరంగా ఇది ఎంత ఆధునికమో, దీని చరిత్ర అంత ప్రాచీనం. అయితే ఇది కాలానుగుణ మార్పులను పొందుతూ వచ్చింది. ప్రాచీన సాహిత్యమంతా ఉన్నత వర్గాల కథల్ని, వారి వీరోచిత గాథ విరహ బాధల్ని ప్రతిబింబించినా, ఆధునిక సాహిత్యంలో వాటికి సాహితీ గౌరవం తగ్గింది. జీవిత లోతుల్ని దర్శింపచేయగల సామాజిక స్పృహ రచనలే నేడు సాహితి గౌరవాన్ని పొందుతున్నాయి.

తెలుగు సాహిత్యంలో ఆధునిక రచనా ప్రక్రియలకు కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు మూలపురుషులు. వీరు ఒక నిశ్చయమైన సామాజిక దక్పథంతో కలం పట్టి, తమ సాహిత్యం ద్వా సంస్కరణ భావాలు ప్రచారం చేశారు. ఇక తెలుగు కథ విషయానికొస్తే ఆచంట వెంకట సాంఖ్యాయ శర్మ గారు (1864-1933) లలిత అనే కథను రాసినట్లు తెలుస్తుంది. ఆ తర్వాత 1902 లో బండా అచ్చమాంబ గారు స్త్రీ విద్యఅనే కథను ప్రచురించినట్లు తెలుస్తుంది. కాని ప్రక్రియ పరంగా 19 ఫిబ్రవరి భారతి లో ప్రచురించిన గురజాడ వారి దిద్దుబాటునే ప్రథమాంధ్ర కథగా మనం గుర్తిస్తున్నాం. అసలు పేరు కమిలిని. మొదట దిద్దుబాటు పేరుతో రాసి తరువాత గురజాడ వారే దీని పేరును కమిలిని మార్చినట్లు తెలుస్తుంది. ఆ తరువాత భారతిలోనే ఏప్రిల్లో 'మీ పేరేమిటి' అనే గురజాడ వారి ప్రచురితమైంది. ప్రక్రియా పరంగా దిద్దుబాటు తెలుగులో మొదటి కథ అయినప్పటికీ, శిల్ప పరమైన లక్షణాలనూ కలిగివున్న లక్షణమైన తెలుగు కథ ఇదే.

ఇలా పుట్టిన తెలుగు కథ 1920లో ప్రారంభమైన 'సాహితి' పత్రిక ద్వారా అడుగులు వేసిం కొడవటిగంటి వెంకట సుబ్బయ్య, ముని మాణిక్యం నరసింహారావు, అడవిబాపి రాజు, చలం, తి మొదలైన వారు ఎందరికో కథా రంగంలో ప్రవేశించారు తల్లావఝుల వారి మురారి కథలు నీలక కథలు ఎందరికో స్ఫూర్తినిచ్చాయి. 19 వ శతాబ్దపు తొలినాళ్ళ వాడుక భాషలో చింతా దీక్షితులు గా కథలు రాశారు.

భాష, భావం, పాత్రల ప్రవృత్తి మొ.. అంశాల్లో తెలుగుదనం నింపి, కథలు రాసిన తెలు

కథకుల్లో ముఖ్యులు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, బారిస్టర్ పార్వతీశం నవలతో ప్రసిద్ధిపొందిన మొక్కపాటి నరసింహశాస్త్రి గారు వంటి వారు కూడా భిక్షువు, చావుతెలివి వంటి చక్కని కథలు రాశారు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో చలం గారికి కొక ప్రత్యేక స్థానం వుంది. వీరి శైలి, శిల్పం అనితర సాధ్యం. స్త్రీ, పురుష సంబంధాలు వీరి కథా వస్తువు. మానవ జీవితాల్లోని అత్యంత సున్నితమైన, గోప్యమైన అంశాల్ని స్పృశిస్తారు. తన రమణీయమైన శిల్ప చాతుర్యంతో ఓ పువ్వు పూసింది వంటి కథలు కూడా రాశారు. తన రచనల ద్వారా, సామాజిక విలువల పట్ల తనకున్న అసంతృప్తిని చాటారు. తెలుగు సాహితీ లోకానికొక షాక్ నిచ్చారు.

ఆధునిక కాలంలో పుట్టిన ప్రాచీన కవిగా ప్రసిద్ధి పొందిన అద్భుత కవి కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు. వీరు కథా రచన కూడా చేసి, తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. తెలుగు సాహితీ లోక ఋణం తీర్చుకున్నారు.

చిత్ర కళ, కవిత్వం, సంగీతం ముప్పేట్టగా ఒకే వ్యక్తిలో మేళవింపు జరిగితే.. అలా జరిగి రాణించిన కళా మూర్తి అడవి బాపిరాజు గారు. వీణ, వసుబాలుడు, భోగీరలోయ వంటి కాన్వాస్ కథలు అనితర సాధ్యాలు. వీరి ప్రజ్ఞకు నిలువుటద్దాలు. దాంపత్య జీవితంలోని మధుర ఘట్టాలను రమణీయంగా చిత్రించిన వారు శ్రీముని మాణిక్యం నరసింహారావుగారు.

ఇప్పటి వరకు తెలుగు కథ మధ్య తరగతి జీవితాలకే పరిమితమైంది. ఇదే సమయంలో 19 శతాబ్ది ప్రారంభంలో అట్టడుగు వర్గ ప్రజలు జీవితాలను మొదటిసారిగా తెలుగు సాహిత్యంలో చిత్రించిన వారు కరుణకుమార. వీరి టార్చిలైటు, రిక్షావాలా, బిళ్ళలమొలతాడు వంటి కథలు ప్రశిద్ధాలు.

తెలుగుతో పాటు ఒరియా, ఆంగ్ల భాషల్లో పాండిత్యం గల పురి పండా అప్పల స్వామి గారు విశ్వకథావీధి పేరుతో కథలు ప్రకటించారు.

వస్తువులో నవ్యత, కథా సంవిధానంలో ప్రయోగానుశీలత పాటించి, సరళశైలిలో రచనలు చేసి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన వారు శ్రీ కొడవంటి కుటుంబరావు గారు. చెక్కినట్లు కనపడకుండానే కనపడే అందమైన శిల్పంతో రచనలు చేసి, తెలుగు సాహిత్యంలో ఒక నూతన వడిని, ఒరవడిని సృష్టించారు. పాఠకులను పెంచారు. వీరు రాసిన నిలవ నీరు, ఆడ జన్మ, నువ్వులు తెలకపిండి మొదలగునవి. ఎన్నో ప్రశిద్ధాలు.

విషయ పరిశీలనలో నూతన దృష్టి, రచనా సంవిధానంలో కొత్తదనం ప్రదర్శించిన మరో గొప్ప రచయిత శ్రీ త్రిపురనేని గోపిచంద్ గారు. ఈయన కథలు ఎక్కువగా ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలు మధ్య తరగతి మనిషి జీవితంపై చూపే ప్రభావాన్ని తెలియ చేస్తాయి.

సాహిత్య శిల్ప మర్మజ్ఞుడిగా పేరు పొందిన నవలా రచయిత డా.జి.వి.కృష్ణారావు గారు. కీలు

 ISBN : 978-93-5300-753-9

బొమ్మలు నవలా రచయితగా పేరు పొందిన వీరు ఉదయ బిందువులు వంటి కథలు కూడా రాశారు.

తెలుగు కథకు తొలిసారి అంతర్జాతీయ కీర్తినార్జించి పెట్టినవారు శ్రీపాలగుమ్మి పద్మరాజు గారు. వీరి పడవ ప్రయాణం శిల్ప ప్రమాణాల దృష్ట్యా మరో గొప్ప కథ. మనిషి అంతరంగపు పొరల సందర్భానుసారంగా విప్పి చెప్పే వీరి కథకు ప్రపంచ స్థాయి బహుమతి రావటం మిక్కిలి సమంజసం.

రచయితలలో ఇల్లిందుల సరస్వతిగారు ముఖ్యులు. తెలుగు కథా రచయితలలో చైతన్య స్రవంతి కథనంతో కథలు రాసిన మొదటి రచయిత శ్రీబుచ్చిబాబు గారు. నన్ను గురించి కథ రాయవూ, అద్దె కాచిన వెన్నెల, మేడమెట్లు, హెూషీమాబి మొ.. ఎన్నో కథలు ప్రసిద్ధాలు. ఒకసారి చదివితే కథలోని ఏ ఒక అంశం మన మనసులో ముద్రించుకుపోయి, మనల్ని వెంటాడే గుణం వీరి కథల్లో వుంటుంది.

ఇక తెలుగులో శిష్టేతర భాషలో అట్టడుగు వర్గ ప్రజల కథల్ని రాసిన వారిలో చెప్పుకోదగి రెండవ రచయిత మాగోఖలే. వీరి బల్లకట్టు పాపయ్య, మూగజీవాలు మొ.వి ప్రశిద్ధాలు. తెలంగాణ మాండలికంలో కథలు రాసిన ప్రముఖుల్లో ఇరివెంటి కృష్ణమూర్తి గారు, యశోధారెడ్డి గార్లు ముఖ్యులు.

చా.సో. రాసిన ఇంపు, వాయులీనం, కుంకుడాకు మొ.వి. వారి శిల్ప చాతుర్యానికి నిదర్శనాలు తెలుగు సాహితీ లోకంలో నిలిచి వుండే కథలు.

తెలంగాణా సాయుధ పోరాటాన్ని వాస్తవికంగా చిత్రించిన ఎర్రజెండాల రచయిత గంగినే వెంకటెశ్వరరావు గారు.

ఇక ఉత్తరాంధ్ర మాండలికంలో అద్భుతమైన రచనలందించిన వారు రాచకొండ విశ్వనాధశాస్త్రిగారు వీరి బుక్కులు, ఆరు సారా కథలు, బాకీ కథలు, మెరుపు మెరిసింది, జరీ అంచు తెల్ల చీర మొ..వి. ఎం ప్రసిద్ధ కథలు.

వీరి శిల్పంలోని వడి, వేగం పాఠకులను అక్షరాల వెంట పరుగు పెట్టిస్తాయి. ఇదే సమయం అట్టడుగు ప్రజల జీవితాల గురించి వకాల్తా పుచ్చుకున్నవారు శ్రీ కాళీపట్నం రామారావు గారు, పేద జీవితాలను వారి భాషా మాండలీకంలోనే చిత్రిస్తూ జీవభాషతో నిండిన కథా యజ్ఞం చేసిన సామయా తెలుగు కథ తనకిచ్చి గుర్తింపుకు కృతజ్ఞతగా నేటికి శ్రీకాకుళంలో కథా నిలయం ద్వారా తన సేవలందిస్తున్నా కాళీపట్నం రామారావు గారు.

తెలుగుదనం నిండుదనంతో కూడిన మధురాంతకం రాజారాం గారి కథలు, కథా రచనలో ప ప్రయోగాలు చేసిన రావూరి భరద్వాజ గారు ఎన్నో మంచి కథలు రాశారు. తెలుగు కథల్లో రమ్యమై హాస్యాన్ని పండించినవారు శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ గారు.

న్యూయర్క్ హేరాల్డ్ ట్రిబ్యూన్ వారు జరిపిన రెండవ ప్రపంచ కథానికల పోటిలలో మరోసా మన తెలుగు కథ పట్టం కట్టుకుంది. పురాణం సుబ్రమణ్యాశర్మ గారి నీలి కి ఈ ఘనత దక్కింది. ఇం మల్లాది ఉష శ్రీ పెద్దిభొట్ల మొ.. వారెందరో కథా రచనలో సుప్రశిద్ధులు. వీరందరూ తమ వంతు కృ సల్పి, విశ్వ కథా వీధిలో తెలుగు కథా పతాకాన్ని ఎగురవేశారు.

 ISBN : 978-93-5300-753-9

ప్రారంభంలో అంతంతంమాత్రంగా వున్న పాఠకుల తెలుగు పత్రికల ప్రచురణ ప్రారంభం కావడంతో ఎక్కువయ్యారు. దానితో రచయితలు పెరిగారు. దీనికి ఆనాటి రేడియో ప్రసారాలు తోడయ్యాయి.

టాల్ స్టాల్, మక్సీంగార్కి, మొపాసా, మామ్ వంటి విదేశీ రచయితలవే కాక, ఠాగూర్, శరశ్చంద్ర వంటి బెంగాలి రచయితల రచనలు, జయ శంకర్ ప్రసాద్, ప్రేమ్‌చంద్ వంటి హిందీ రచయితల రచనలు తెలుగులోకి అనువాదం పొంది అభిమానుల్ని సంపాదించుకున్నా. 1915 లో ఆంధ్ర పత్రిక దిన పత్రికగా రావడంతో తెలుగు కథ మరింత ఊపందుకుంది.

అమరావతి కథలు, కాంతం కథలు మొదలైన వెన్నో గొప్ప కథలు వచ్చాయి. మధురాంతకం రాజారాం, అల్లం రాజయ్య, కాలువ మల్లయ్య, ఓల్గా, కుప్పిలి పద్మ మొదలైన రచయితలు గొప్ప కథలను ఆవిష్కరిస్తున్నారు. పసలపూడి కథలు, పచ్చనాకు సాక్షిగా, మిట్టూరోడి కథలు, దర్గా మిట్టకథలు, రాణిగారి కథలు అనేక కథా సంకలనాలు సామాన్య ప్రజాజీవితాల్లోని అద్భుతాలను ఆవిష్కరించాయి. చాగంటి తులసి వంటి వారు హిందీ, ఒరియా మొదలైన భాషల్లోని కథలను తెలుగులోకి అనువాదం చేస్తూ తమ వంతు కృషిని అందిస్తున్నారు.

ఈ విధంగా గురజాడ నుంచీ బయలుదేరిన దేరిన తెలుగు కథ పెద్దల తరం నుండి నేటి యువతరం చేతిలోకి వచ్చేసరికి ఇతివృత్తం శైలి,శిల్పం,భాష అన్నిటట్లోనూ మార్పులు పొందింది.మరింత వడిని, వేగాన్ని పుంజుకుంది. పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో సూదంటు రాయిలా మారి పాఠకుల్ని ఆకర్షిస్తూవచ్చింది.


సాహిత్యం ఎప్పుడూ సమాజాన్ని ప్రతిబింబిస్తుంది కనుక జీవితం ఎన్ని మలుపులు తిరిగితే కథ కూడా అన్ని మలుపులూ తిరిగింది. అందుకే ఈకథ అనేది అన్ని భాషల్లోనూ మన జీవితాన్ని అంటి పెట్టుకుని, ఎన్నో మెలికలు తిరుగుతూ ,తన రూపాన్ని, మాధ్యమాలను మార్చుకుంటూ నేటి అంతర్జాల కథగా కూడా సాగిపోతూనేవుంది. ఆధునిక తెలుగు వచన రచనా వికాసానికి తెలుగు కథ ఒక మెచ్చుతునక.

**ఆధార గ్రంధాలు :**


1. అందాల తెలుగు కథ, నవ భారతి సాహిత్య వేదిక, 1980, సాహిత్య నికేతన్
2. కథానిక స్వరూప స్వభావాలు పోరంకి దక్షిణామూర్తి, మొ. కూర్పు, 1988 నవోదయా పబ్లిషర్స్,, కార్ల్ మార్క్స్ రోడ్, విజయవాడ-2
3. కథా శిల్పం, వల్లంపాటి వెంకట సుబ్బయ్య 1995, జనవరి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు-1
4. తెలుగు కథా రచయితలు సాహిత్య అకాడమీ 1982, హైదరాబాదు.

# ఆంధ్రభారతి

# ANDHRA BHARATHI




ISBN 978-93-5300-753-9

**తెలుగు విభాగం**

శ్రీవాసవికన్యకాపరమేశ్వరి & డా॥ కలిదిండి సూర్యనారాయణరాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల

Recognised by UGC as "College with Potential for Excellence" Accredited by NAAC with Grade "A"

పెనుగొండ - 534 320 ప॥గో॥జిల్లా ఆంధ్రప్రదేశ్.